# మబ్బు తెరలు

వీరరాజు

రెండు రోజుల్నుంచీ ముసురు పట్టి, వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. బయటకు ఏ పని మీద వేళ్ళాలన్నా చిక్కాగ్గా వుంది. ఇటువంటి పరిస్థితిలోనే నాకు ఆఫీసు కేంప్ ఒకటి తగిలింది. మామూలుగా అయితే కేంప్‌లకు హుషారుగా వెళ్ళే నాకు ఆరోజెందుకో బయలుదేరడానికి మనసొప్పలేదు. కానీ గవర్నమెంటు వుద్యోగమన్న తర్వాత మన యిష్టాలతో పనిలేదు. అందుకే ఆ ముసురులోనే నేను ప్రయాణం చేయక తప్పలేదు.

గాంధీ సెంటర్ కొచ్చాను. రాత్రి పన్నెండు దాటినా ఎప్పుడూ కళకళలాడుతూ వుండే ఆ ప్రదేశం ఆరోజు ఎనిమిది గంటలకే నిర్మానుష్యంగా కనబడుతోంది. రిక్షా స్టాండులో ఒకే ఒక్క రిక్షా వుంది. రిక్షావాలా లోపల ముడుచుకొని పడుకున్నాడు,

చలిగాలి రివ్వున వీసింది. మెడచుట్టూ తగిలించుకున్న మఫ్లర్ తీసి తల మీంచి చుట్టుకుని, వెళ్ళి రిక్షావాలాని లేపాను.

కళ్ళు నులుముకుంటూ లేచిన రిక్షా అతను "ఎక్కడికి బాబూ?" అన్నాడు రిక్షాలోంచి కిందకి దిగుతూ.

"రైల్వేస్టేషను కొస్తావా?" అడిగాను.

"వొత్తానండీ" అన్నాడు.

"ఎంతివ్వమంటావ్?" అడిగాను

"మూడు రూపాలు యివ్వండి"

నాకు నవ్వొచ్చింది అతని మాటలకు.

"ఏ వూరు మీది?" అడిగాను.

"మీదేవూరేటండీ బాబూ?" తిరిగి సన్నది గాడు

అతని మాటలకు పరీక్షగా అతని వంక చూశాను. మనిషి ఏభై ఏళ్ళు దాటిన వాడిలా వున్నాడు మాసిపోయిన తెల్లటి గెడ్డం, పాత గళ్ళ లుంగీ, చినుగులు పడిన బనీనుతో బక్క చిక్కిపోయి వున్నాడు. అతన్ని చూస్తే అసలు అతను పట్టుమని ఓ ఫర్లాంగు దూరమైనా రిక్షా తొక్క గలడా? అని అనిపించింది.

"ఏటి బాబూ! రమ్మంటారా?" మళ్ళీ అడిగాడు.

"చూడు నువ్వీ వూరికి కొత్త వాడివిలా వున్నావ్. లేకపోతే 'గాంధీసెంటర్' నుంచి స్టేషను కెవడైనా రూపాయి కంటె ఎక్కువిస్తాడా?" అన్నాను కొంచెం హేళన నిండిన స్వరంతో.

"అదేటి బాబూ! అలా గంటారు! ముసురు పట్టి- ఎట్టాగుందో చూడండి రెండురోజుల్నుంచి! మాకు మట్టుకు బేరాలెట్టా తగ్గుల్తాయ్?" అన్నాడు.

"అయితే మాత్రం మూడు రూపాయలా? మరీ అన్యాయం రెండు రూపాయిలిస్తానురా!" అన్నాను.

"కిట్టదు బాబూ!" అంటూ వెళ్ళి రిక్షా లోపల కూర్చున్నాడు.

నాకు వళ్లు మండింది. "వెధవలు. అందరూ వాళ్ళని చూసి జాలి పడతారు గానీ, వెధవల్ని కనికరించకూడదు" మనసులో తిట్టుకున్నాను.

సూట్‌కేస్ కిందపెట్టి కొంచెం సేపు అటు ఇటు చూసాను. ఒక్క రిక్షాగానీ, మనిషిగానీ అటువైపు వచ్చే జాడేమీ కనిపించలేదు. ఒకవైపు ట్రైనుకు టైమైపోతోంది. ఆ ట్రైను దాటితే మళ్ళీ వుదయం వరకూ యింకో ట్రైను లేదు.

నాలో కొండపాటి గాభరా మొదలైంది. వెళ్ళి రిక్షావాలాను లేపి "పోనీయ్" అన్నాను.

రిక్షా మెల్లగా కదిలింది.

హోరు మంటూ ఈదురుగాలి వీస్తోంది. 'రిక్షావాలా' లాగలేక లాగలేక లాగుతున్నాడు అతను వేసుకున్న బనీన పూర్తిగా తడిసిపోయి వంటికి అతుక్కుపోయింది. రిక్షా వుండి వుండి గతుకుల్లోపడి పైకి లేస్తోంది. రిక్షావాలా ఆయాస పడుతూ లాగుతున్నాడు. ఒకప్పుడైతే అటువంటి పరిస్థితుల్లో వున్న మనిషిని చూస్తే విపరీతమైన జాలి వేసేది. కానీ ఈరోజు నా మనసులో అతని మీద రవ్వంత కూడా జాలి కలగడం లేదు. పైగా డబ్బులు తీసుకుంటున్న మనిషి ఎందుకు తొక్కడు? అన్న యిది కూడా లేకపోలేదు. ఎత్తు రావడంతో రిక్షా అతను దిగి బండి లాగుతున్నాడు.

"త్వరగా పోనీయ్! బండికి టైమవుతుంది" అన్నాను

"సూత్తున్నారుగా! ఎదురుగాలి, కూకున్న మారాజులకే ఎన్నైనా సెపుతారు!" గొణుక్కుంటున్నట్టన్నాడు.

నాకొళ్లు మండింది.

"ఎంత పొగరు వీడికి?" రిక్షా దిగి వాడ్ని నాల్గు తన్నాలనిపించింది. అయినా వాడితో గొడవెందుకులే!" అని వూరుకున్నాను

రిక్షా స్టేషను చేరుకుంది.

రిక్షా దిగి, అతని చేతిలో ఐదు రూపాయలు పెట్టేను.

"నాకాడ సిల్లరలేదండి!" అన్నాడు.

జేబులోంచి రెండురూపాయిలు తీసి చేతిలో పెట్టి అన్నాను. "టికెట్ తీసుకుని చిల్లర తీసుకొస్తాను. యిక్కడే వుండు అని. నీపేరేమిటి?" అడిగాన్ను.

"సర్సయ్యండయ్యా!" అన్నాడు.

కౌంటర్ దగ్గర కెళ్ళేటప్పటికి ప్లాట్‌ఫారం మీదకి ట్రైను వచ్చేసింది. గబగబ టికెట్ తీసుకుని లోపలికెళ్ళాను.

రిక్షా అతను గురొచ్చాడు. అయినా సరే వెళ్ళి ట్రైనులో కూర్చున్నాను ట్రైను కదలింది.

* * *

వారం రోజులు పైగా గడిచాయి.

అనుకున్న కేంప్ సక్రమంగా జరగడంతో ఆనందంతో వెనక్కి తిరిగొచ్చేను. మళ్ళీ యధావిధిగా నా ఆఫీసు పనులతో బిజీ అయిపోయాను. అయితే ఎంత బిజీగా వున్నా వుండుండి నాకు రిక్షా సర్సయ్యే గుర్తుకొస్తున్నాడు. నేను అతన్ని కావాలనే ఆ రోజు మోసం చేసి వెళ్ళిపోయినా, అలా చేసినందుకు 'గిల్టీ'తో నా మనసు కొట్టు

**తనభార్య జయంతి స్వతహాగా మంచిదే. అమ్మని బాగా చూస్తుందనే యింతకాలమూ పట్టించుకోలేదు. అయినా అన్నీ ఆడవాళ్ళమీద వదిలేయకూడదు. తను యికమీదట యింట్లో విషయాలు పట్టించుకోవాలి.**

తెలుసు. అతనికి తెలిస్తే చంపేస్తాడేమోనని భయం చదవమని మనస్సు బలవంతం చేస్తుంది. ఎదుటివారి జీవనరహస్యాలను తెలుసుకోవటం కొందరకు సరదా. అదసలు మనిషిలోని బలహీనత, ఆ బలహీనతకు లొంగిపోయి ఆ మె పేజీలు తిప్పింది. తెల్లటి పేజీలపై నల్లటిఅక్షరాలు. కళ్ళు వేగంగా కదులుతున్నాయి.

జనవరి 10 1979.

క్రొత్త సంవత్సరం ప్రారంభమయి పది రోజులయినా డైరీ ఏం వ్రాయలేదు. లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్ కట్టాల్సి ఉన్నది. నా పేరుమీద అనవసరంగా ఏభయివేలు కట్టాను. దాని పేరుమీద కట్టవలసినది. చచ్చింది కనుక ఏభయివేలు వచ్చునదేవి. దీని పేరుమీదయినా త్వరలో పాలసీ తీసుకోవాలి.

జనవరి 24 1979.

టైపిస్టు పంకజం నా వలలో చిక్కుకుంది. పర్వాలేదు. నాల్గయిదు సార్లు హోటల్‌కు తీసుకెళ్ళి ఆ పైన నేరుగా లాడ్జికి తీసుకెళ్లవచ్చు.

జనవరి 31 1977.

పంకజం దారిలో పడింది.

దాని పేరుమీద పాలసీ కట్టాను. ముందుగా సంతకాలు పెట్టటానికి అనుమానించింది. యార్క్‌షైర్ రిప్పర్‌గురించి ఓ మాగజైన్‌లో పడిందచాలా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్సు. దానిమీద చేసి చూడాలి. దానిలో ఓమంచి గుణం ఉంది. ఏం చేసినా గొంతెత్తి ఏడవదు ఆ మొదటదాగంతా వినిపించేట్లు ఏడిచేది. దీనిలాగా ఉంటే ఇంకొంత కాలం బ్రతికుండేది కదా! పిచ్చిది.



ఫిబ్రవరి 11 1979.

పంకజంతో హోటల్ కెళ్ళాను. కాళ్ళు చేతులు తగిలిస్తుంటే ఏమనలేదు.

ఈమధ్య ఆరోగ్యంలో మార్పు వచ్చింది. మొన్న కాంపుకెళ్ళినప్పుడు గుండెనెప్పి వచ్చింది. డాక్టర్ ఈసారికి పరవాలేదన్నాడు. మరోసారి రాకుండా జాగ్రత్త పడమన్నాడు. ఎప్పుడూ టాబ్లెట్లు దగ్గర పెట్టుకోమన్నాడు ఈ డాక్టర్లను నమ్మకూడదు మనదగ్గర డబ్బు గుంజటాన్కి ఏవేవోకబుర్లు చెబుతుంటారు. ఎందుకయినా మంచిదని టాబ్లెట్లు దగ్గరుంచుకున్నాను. దానికీ విషయం చెప్పలేదు. చెబితే ఏడుస్తదా? అనందిస్తుందా?

ఫిబ్రవరి 28 1979.

ఇవ్వాళ ఒకతన్ని కల్సాను. అతనింట్లో రకరకాల పక్షుల, జంతువుల చర్మాలతో చేసిన బొమ్మలు. నాముందే ఒక ఉడతను చంపి దాని చర్మంకోసి లోపల ఉన్నదంతా తీసి గడ్డికూరి మళ్ళీ ఉడతలా కుట్టేసాడు. భలే అద్భుతమయిన హాబీ. ఆ హాబీ ప్రాక్టీస్ చేస్తాను.

మార్చి 15 1979.

దా ని కి నెల తప్పిందట. ఛీ! పిల్లలెందుకు మన సుఖాన్ని కాజేసే రాక్షసులు. వెంటనే గర్భవిచ్ఛిత్తికి టాబ్లెట్లు తెచ్చిచ్చాను వేసుకోనంది.

బలవంతంగా నోరు పెగలదీసి ఓ అరడజను వేసేసాను.

మార్చి 24 1979.

పంకజం మరీ పతివ్రతలా ప్రవర్తిస్తుంది. దగ్గరకు రానివ్వటంలేదు. పెళ్ళి చేసుకోమంటుంది. నాకొకసారి పెళ్ళయినట్లు తెలియదు పిచ్చిది.

మార్చి 31 1979

పంకజాన్ని వదులుకోలేను. అదినాక్కావాలి అది కావాలంటే దీన్ని వదులుకోవాలి ఇ ది

"అవును" అన్నాను రిక్షాలో కూర్చుంటూ.

"పాపం! ఆడు ముసిలాడు. ఎంత కాల ముంటాడు? మొన్నే పోయాడండీ!" చెప్పాడు

"మరి ఆ విషయం నాకు ముందే ఎందుకు చెప్పలేదు?" అడిగాను.

"బాబూ! అక్కడ ముగ్గురు సర్సయ్యలున్నా రంతయ్యా! ఏ సర్సయ్యో మీరు సరిగా సెప్పక పోతిరయె అందుకే ఆ యిల్లయి వుంటదని సూపించాను" రిక్షా తొక్కుతూ అన్నాడు.

నా మనసు సర్సయ్యమీద జాలితో నిండి పోయింది.

"మా రిచ్చావోల్లమంతా ఆడ్ని ముసలి సర్సయ్య అంటూండమయా! అయ్యా నిజం చెప్పాలంటేనండీ పాపం ఆడికి ఏ జబ్బూలేకుండా సచ్చిపోయాడండి!" అన్నాడు రిక్షాకుర్రాడు.

"అదేం?" అన్నాను ఆశ్చర్యంగా.

"అవును బాబూ!. ఆడికే జబ్బూనేదు. ఆడి కుంది మొదట్నుంచీ ఒకే ఒక జబ్బు-అది ఆకలి జబ్బు. సంపాదించినదంతా తీసుకెళ్ళి ఆడి కోడలి సేతిలో ఏ త్తేనేగానీ కూడెట్టేదికాదు. ముసిలాడు ఆడెంతకాలం రిచ్చా తొక్కేయగల్డు? ఆడు రిచ్చా ఎయ్యనిరోజు ఆడికి పత్తే! ఆకలికి తట్టుకోనేక ఆడు రాత్రిళ్ళు రిచ్చాతొక్కేవోడండే! పగలురిచ్చా ఏత్తే, ఆడ్ని సూసి ఏ దొరబాబూ రిచ్చా ఎక్కేవోడుకాదండీ! అండకే, వచ్చిన ఓటి రెండు బేరాలు సానా ఎక్కువ సెప్పి తీసికెల్లేవోడండీ! బాబూ! ఒకిదింగా ఆడు సచ్చిపోడమే మేలయిందండి. నేకపోతే ఏటి బాబు! వున్న ఒక్క కొడుకూ తాగుబోతైయుంటే పెళ్ళాం, పిల్లల్ని సాకనేకపోతే ఆడ్నేంసేయలేక, కోడలికోసం, మనవలి కోసం ఆ వయసులో రిచ్చా ఏసేవోడండీ! బాబూ! అనకూడదు కానీ ఆడి కోడలు వట్టి 'రాచ్చసి ముండండి' అయినా దాన్నని ఏం పెయోజనంలెండి కొడుకు సన్నాసయితే, ఏ కోడలైనా ఏం సేత్తాదండి. కడుపున పుట్టిన బిడ్డకు ఆ మాత్తరం బాబుకి కూడెట్టకపొతే ఆడు బతుకెందుకండీ!" అన్నాడు.

సర్సయ్య గురించి, ఈ కథంతా విన్నతర్వాత నా మనసు అదోలాఅయిపోయింది. రిక్షాకుర్రాడు చదువుకోకపోయినా ఎంత నీతి చెప్పాడు!

రిక్షా ఆఫీసు ముందాగింది.

దిగి డబ్బు లిచ్చి వెళ్ళి నా రూమ్‌లో కూర్చున్నాను,

నా మనసు ముందున్న ఫైళ్ళ మీద లగ్నం కావడంలేదు. నాది మరీ సున్నితమైన మనస్తత్వం. ఒక్కోసారి నాకు సంబంధించని విషయాలకి కూడ నేను పూరికినే 'వర్రీ' అయిపోతుంటాను

రిక్షా కుర్రాడు చెప్పిన మాటలే గుర్తొస్తున్నాయి. 'నిజమే పిల్లలు పెరిగి పెద్దవాళ్ళయినంత మాత్రాన ప్రయోజనం లేదు. కని, పెంచి, పెద్దచేసి, విద్యా బుద్ధులు నేర్పిన తల్లిదండ్రుల్ని ముసలి వయసులో ఆదుకోవాలి. వాళ్ళే నిజమైన పిల్లలు' మనసులో అనుకున్నాను.

నాకు వెంటనే అమ్మ గుర్తొచ్చింది.

అమ్మ నన్ను చిన్నతనంనుంచే ఎంతో గారాబంగా పెంచింది. ఒక్కడినే అవడంవలన, చిన్నప్పుడే నాన్నగారు పోవడంతో అన్నీ తనే అయి పెంచింది. నాకు ఏ మాత్రం జలుబుచేసినా రాత్రంతా నిద్రపోకుండా మంచం పక్కనే కూర్చుని సేవచేసేది. కానీ తనిప్పుడు ఏం చేస్తున్నాడు.

కేవలం అమ్మని యింట్లో అయితే పెట్టుకున్నాడు గానీ అమ్మ బాగోగులు చూడ్డానికి తనకి టైమే వుండడం లేదు. ఉదయం ఏడు గంటలకు యిల్లు దాటితే మళ్ళీ రాత్రి పది తర్వాతే యింటికి వెళ్ళేది. ఆఫీసులో పని ఎక్కువుంటేసరి. లేకపోతే ఆఫీసు అయిపోగానే అట్నుంచి అటే క్లబ్బుకి వెళ్ళిపోతాడు. తన భార్య జయంతి స్వతహాగా మంచిదే. అమ్మని బాగా చూస్తుందనే యింతకాలమూ పట్టించుకోలేదు. అయినా అన్నీ ఆడవాళ్ళమీద వదిలేయకూడదు. తను యిక మీదట యింట్లో విషయాలు కొన్నైనా పట్టించుకోవాలి. అమ్మ గుర్తుకు రావటంతో యిక ఆఫీసులో పనిచేయలేకపోయాను. పర్మిషన్ పెట్టి యింటికి బయలుదేరాను.

దారిలో ఓ చిన్నప్పటి ఫ్రెండ్ కనపడి హోటల్‌కి లాక్కెళ్ళి బాతఖానీ మొదలెట్టేడు.

వాడ్ని వదిలించుకుని వచ్చేటప్పటికి రాత్రి ఏడు దాటింది.

గుమ్మంలో అడుగు పెట్టిన నన్ను చూసి. "అరె ఏవిటి ప్రపంచంలో ఈ ఎనిమిదవ వింత?" ఆశ్చర్యంగా అంది జయంతి.

"ఏవిటి?" అన్నాను.

"అదే! పది దాటకముందే మీరిల్లుచేరడం" అంది నవ్వుతూ.

"ఏమీలేదూ! రావాలనిపించింది. వచ్చేశాను" అని "అమ్మేది?" అన్నాను వెంటనే.

"అత్తయ్య భోంచేస్తున్నారు" అంది.

ఎప్పుడో సెలవు రోజుల్లోనేగానీ మామూలు రోజుల్లో నీ దర్శనభాగ్యానికి నోచుకోని నా పిల్లలు యిద్దరూవచ్చి మీద పడిపోయారు.

"వుండండి. నాన్నగార్ని బట్టలు మార్చుకోనివ్వండి. అయినా మీ హోంవర్కు చేస్తేనే గానీ మీ డాడీ, మీతో మాట్లాడరు" అంది జయంతి. పిల్లలిద్దరూ బిక్క మొహాలు వేసి పుస్తకాలు ముందేసుకున్నారు.

విప్పేసిన బూట్లను మంచం కిందకు వేళ్ళతో త్రోసేసి డైనింగు హాల్లోకి దారితీశాను.



## టి. బీ.

ఓ రోడ్‌సైడ్ రోమియో అమ్మాయిని పలకరిద్దామని కూడా పడి చిన్నగా దగ్గడం మొదలెట్టాడు.


ఆ అమ్మాయి ఎంతకూ వెనక్కి తిరిగి చూడలేదు.

రోమియో ఇంకా దగ్గు పెంచాడు.

ఆ అమ్మాయి చటుక్కున ఆగింది.

"ఏంబాబూ! నీకు టీబీయా..." అని అడిగింది.

—ఆర్. సత్యనారాయణ (విజయనగరం)



డైనింగు టెబిలు దగ్గర 'అమ్మ' ఒక్కతే కూర్చుని భోంచేస్తోంది. నా అడుగులు చప్పుడు విని తలెత్తి, అరె! చిన్నా! ఏరా! యివ్వాళింత పెందరాళే వచ్చేశావ్. ఒంట్లోగానీ బాగుండలేదు కదా!" అంది కంచం పక్కనపెట్టి లేవబోతూ ఆందోళనగా.

వెంటనే నాకు జయంతి పలకరించినతీరుకి, అమ్మ పలకరించిన విధానానికి తేడా తెలిసింది. ఎంతైనా తల్లికదా! అనిపించింది.

వెళ్ళి అమ్మ పక్కన కూర్చుని, "బాగానే వుందమ్మా, ఆఫీసులో పనెక్కువగాలేదు. అందుకే త్వరగా వచ్చేశాను. అన్నాను కంచం ఆమె ముందుకు పెట్టి

అమ్మ మౌనంగా అన్నం కలుపుతోంది.

"అమ్మా ఏం కూర యివ్వాళ?" అన్నాను కొన్ని క్షణాలాగి.

"నీ కిష్టమని వంకాయవేపుడు అల్లంవేసి చేశానురా. త్వరగా స్నానం చేసిరా! తిందువుగాని" అంది.

"అంతవరకూ ఆగలేనమ్మా! ఏదీ ఓ ముద్ద పెట్టు" అన్నాను నోరు తెరచి.

అమ్మ ఆనందంతో ఓ ముద్దచుట్టి నోట్లో పెట్టింది. నాకు అనుకోకుండా కళ్ళమ్మట నీళ్ళు

తిరిగాయ్. ఎంతో కాలానికి మళ్ళీ అమ్మ చేతి మీదుగా అన్నం తిన్నాను.

"చిన్నా! ఎప్పుడో చిన్నప్పుడు నీకు గోరు ముద్దలు తినిపించాను.

మళ్ళీ యింతకాలానికి నా చేతి మీదుగా తిన్నావ్ వచ్చే సంవత్సరానికి నేను వుంటానో వుండనో!" అంది అమ్మ దిగులుగా అమ్మకి ఈ మధ్యన అప్పుడప్పుడు గుండెనొప్పి వస్తోంది.

"లేదమ్మా! అలా అనకు! నువు మన బుజ్జిగాడి పెళ్ళి కూడా చూస్తావ్!" అన్నాను నవ్వుతూ.

"అమ్మా! అది సరేగానీ ఒక్కదానివే భోంచేస్తున్నావే? వాళ్ళంతా తినేసారా?" అన్నాను కొంచెం సేపయిన తర్వాత.

"రోజూ ఒక్కదాన్నేగా తినేది" అంది.

నా గుండెల్లో రాయి పడింది.

నేనూహించినదంతా జరుగుతోందన్న మాట.

అమ్మని యింకా ఏదో అడగాలనుకున్నాను గానీ, ఈలోగా హాల్లో పిల్లలకి పాఠాలు చెప్పడం పూర్తయిన జయంతి డైనింగు హాల్లోకివచ్చి నన్ను చూసి, "అదేవిటి స్నానానికెళ్ళలేదా? యిందాకట్నించీ మీ అమ్మగారితో కబుర్లాడుతూ కూర్చున్నారా? లేవండి, లేవండి" అంది.

నేను లేచి బాత్‌రూమ్‌లోకి దారితీశాను.

* * *

రాత్రి పది గంటలు దాటింది.

నాకు ఎంత ప్రయత్నించినా నిద్రరావడం లేదు. పక్కనే పడుకున్న జయంతి అప్పుడే నిద్రలోకి జారుకుంది. పక్కగదిలో అమ్మ గురక నెమ్మదిగా వినపడుతోంది.

లేచి కిటికీ తలుపు తెరిచాను. బయట వెన్నెల విరగ కాస్తోంది. కిటికీలోంచి దూసుకొచ్చిన వెన్నెల కిరణాలు జయంతి మొహంమీద పడి వింతకాంతుల్ని ప్రసరిస్తున్నాయి. మామూలుగానే అందంగా, వుండే జయంతి, వెన్నెల కిరణాలతో, తలలో మల్లెల గుభాళింపుతో మరింత అందంగా కనపడుతోంది. ఒకప్పుడైతే ఆ క్షణాల్ని చచ్చినా



తిరిగి

"అతను మీకేమంత దగ్గర బంధువని బస్టాండుకి కెళ్ళారు?" అడిగింది నిష్ఠూరంగా లలిత.

"అతను మళ్ళీ తిరిగిరాకుండా దగ్గరుండి బస్సెక్కించీ మరీ వస్తున్నాన్" అన్నాడు భర్త బాబూరావు.

—ముద్దంశ్రీ (శ్రీశైలం ప్రాజెక్టు)

వదులుకునే వాడ్ని కాదు. నిద్రపోతున్న జయంతిని తట్టిలేపి, తనను విసిగించేసయినా నా కోరిక తీర్చుకునేవాడ్ని కానీ ఈరోజు నాకు జయంతి మీద కోరిక కలగడంలేదు. పైగా జయంతి మొహం చూస్తుంటే ఆమెను ఎలా అంచనా వేసుకోవాలో అర్ధంకావడంలేదు. పెళ్ళయి ఏడేళ్ళయినా జయంతి మనసేమిటో నాకు యిప్పటికి సరిగా అర్ధంకాలేదూ అంటే అతిశయోక్తికాదు. జయంతి ముందు నుంచీ చాల రిజర్వ్‌డ్‌గా వుంటుంది.

ఎవరితోనూ ఎక్కువ మాట్లాడదు. నాతో కూడా అంతే! అసలు ఆమె మనసులో ఏముందో ఎవరికీ తెలీదు. కొత్తలో రెండు మూడు సార్లు ఆమెను అపార్ధం చేసుకున్నా. కొందరి మనస్తత్వాలు అలానే వుంటాయని సరిపెట్టుకున్నాను

గాలికి కొట్టుకున్న కిటికీ రెక్క చప్పుడుకు వులిక్కిపడిలేచిన జయంతి, నన్ను చూసి, "అదేవిటి? కిటికీ దగ్గర నిలబడ్డారు నిద్ర రావడం లేదా?" అంది లేచి కూర్చుంటూ.

నేను వెళ్ళి జయంతి పక్కన కూర్చున్నాను.

"ఏవిటి అలా వున్నారు?" అంది నిద్ర గొంతుతో.

"ఏమీలేదు" అన్నాను ముక్తసరిగా.

కొన్ని క్షణాలు జయంతి మౌనంగా వుంది తర్వాత అంది "లేదు ఏదో వుంది లేకపోతే మీరలా వుండరు"

నేను యిక మనసులో దాచుకోలేకపోయాను. వుదయం జరిగిన విషయాలన్నీ చెప్పేసాను.

"ఆ మాత్రం దానికే వర్రీ అయిపోతారెందుకు? ప్రపంచంలో అటువంటివి ఎన్నో జరుగుతూంటాయి. అయినా మగాళ్ళకి మరీ అంత 'సెన్సిటివ్‌నెస్' పనికిరాదు బాబూ!" అంది నా భుజం

బావ-

* శోభ *



మీద తల ఆన్చిపడుకుంటూ నేను కొంచెం సేపయిన తర్వాత అన్నాను. "జయంతీ! అమ్మ నన్ను చాల కష్టపడి పెంచింది. నేను కాలేజీలో చదువుకునే రోజుల్లో పదిమైళ్ళు సైకిలు తొక్కుతుని కాలేజీకి వెళ్ళుతూండేవాడిని. నాకోసం అమ్మ వుదయం నాల్గు గంటలకు ముందేలేచి అన్నం.

కూరలు వండి కేరేజీ సిద్ధంచేసేది తనకు వంట్లో బాగుండలేకపోయినా సరే. నాకా విషయం తెలియపర్చకుండా నన్ను కాలేజీకి పంపించేది. మళ్ళీ నేను కాలేజీనుంచి తిరిగొచ్చే వరకూ కళ్ళల్లో

వత్తులు వేసుకుని ఎదురుచూసేది. నేనీ రోజు సర్గురిలోనూ మంచి యింజినీరునని అనిపించుకుంటున్నానూ! అంటే కేవలం అమ్మ గురించే!

పెళ్ళయిన తర్వాత ఆఫీసులో 'బిజీ' అయిపోయి అమ్మను అంతగా పట్టించుకోడం లేదుగానీ, యిప్పటికీ మా 'అమ్మ' అంటే నాకు చాలయిష్టం. నా కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. నా గొంతుగాద్గదికమైపోయింది"

నేను జయంతికి ఏదో చెప్పాలనుకున్నాను గానీ యింకేదో చెప్పాను. కానీ జయంతి చాల తెలివైనది. చురుకైంది. కొన్ని క్షణాల తర్వాత అంది. "మీ భయం నాకర్థమైంది! అసలు ఆడవాళ్ళకి అనుమానం ఎక్కువంటారు గానీ నిజం

చెప్పాలంటే మగాళ్ళకే అనుమానం ఎక్కువ చూడండి. నేనెప్పుడూ ఏదీ బయటకు చెప్పను అది నా మనస్తత్వం. బహుశా ఇన్నేళ్ళ తర్వాత కూడ మీకు అటువంటి అనుమానం నా మీద వచ్చిందంటే కారణం అదే అయివుండొచ్చు. చిన్నతనంలోనే తల్లిని దూరం చేసుకున్న నేను, ఈ యింట్లో అడుగుపెట్టే ముందు కొంచెం భయపడ్డాను. కానీ అత్తయ్యలాంటి దేవతను చూసిన తర్వాత నా భయాలన్నీ ఎగిరిపోయాయి. నాకు

అత్తయ్యలో అమ్మే కనుపించింది. ప్రపంచంలో అందరూ అత్తయ్యలాంటి మనుషులేవుంటే, అసలు ఏ సంసారంలోనూ కలతలురావు అని అనిపించేది. అందుకే ఈ యింటిలో అత్తయ్యగారు

కాఫీ కూడ తాక్కుండా, మన పిల్లలు ఏదీ ముట్టరు. నా దృష్టిలో అత్తయ్య తర్వాతే తక్కినవాళ్ళంతా. ఎందుకో ఆమె భోజనంచేసిన తర్వాతనేగానీ, నాకు భోజనం చేయబుద్ధికాదు. ఆమె ఎంత ప్రయత్నించినా, నా అలవాటును మాత్రం మార్చుకోలేకపోయాను

అమ్మలాంటి అత్తయ్యను, దేవుడులాంటి మిమ్మల్ని పొందిన నేను చాలా అదృష్టవంతురాల్ని అని ప్రతిక్షణం గర్విస్తూ వుంటాను. చెపుతున్న జయంతి కొన్ని క్షణాలాగింది. తర్వాత అంది.

"యింత చెప్పిన తర్వాత కూడా మీ మనసులో నామీద వున్న అనుమానం తొలగకపోతే, వెళ్ళి మీ అమ్మగార్ని అడగండి. లేకపోతే యింటి

చుట్టు పక్కలవాళ్ళ నెవరినైనా అడగండి. ఎందుకంటె మనింటి విషయాలు మనకన్న మన పొరుగువాళ్ళకే ఎక్కువ తెలుస్తాయి"

జయంతి కళ్ళల్లోంచి నీళ్ళు ధారగా కారిపోతున్నాయ్.



## హై సిటీబస్

మస్తాన్‌రావు బస్టాపుకి వచ్చేసరికి బస్సు కదిలి వెళ్ళిపోతోంది.

వెనకాలే పరుగెత్తడం మొదలెట్టాడు అలా రెండు ఫర్లాంగులు పరిగెత్తి మొత్తానికి బస్ పట్టుకున్నాడు

"ఏమయ్యా! నేను పరిగెత్తుకు రావడం చూశావుగా, కాస్త బస్ ఆపితే ఏం...?" కోపంగా అడిగాడు కండెక్టర్‌ని.

"మీరెక్కడికి వెళ్ళాలి?" అడిగాడు కండెక్టర్

"విజయనగర్ కాలనీ..." చెప్పాడు మస్తాన్‌రావు

"వచ్చింది, దిగండి" అన్నాడు కండెక్టర్.

—బి. సత్యమూర్తి (హైదరాబాద్)

నా మనసు తేలికపడింది. నా మనసులో కమ్ముకున్న అనుమానపు తెరలు తొలగిపోయాయి.

జయంతిని అనవసరంగా అనుమానించి అపార్థం చేసుకున్నందుకు 'గిల్టీగా' అనిపించింది.

"సారీ! జయా! ఐయామ్ వెరీవెరీ" జయంతిని కౌగిలిలోకి తీసుకుని ఆమె చెక్కిళ్ళమీద కారుతున్న కన్నీటిని తుడుస్తూ అన్నాను

"ఇప్పుడు మీ మనసులో వున్న అనుమానం పూర్తిగా పోయినట్టేనా?" నా కౌగిలిలో వొదిగిపోతూ అంది.

"నీ మీద నాకు నమ్మకముంది. నాలో అటువంటి అనుమానం యింకెప్పుడూ ప్రవేశించదు"

అన్నాను తృప్తిగా కళ్ళు మూసుకుంటూ మబ్బుల చాటున దక్కిన నెలరాజు బయటకొచ్చి మమ్మల్ని చూసి సిగ్గుపడుతున్నట్టుగా నవ్వాడు. *

